ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

సాధారణ పరిపాలన శాఖ - ఏక విభాగము - విభాగాదికారులు – శ్రీ వై. శ్రీరామ్ , విభాగాదికారి, పురపాలక, పరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి శాఖ, సచివాలయం నుండి అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడకు – డిప్యూటేషన్ ప్రాతిపదికన పంపుటకు – ఉతర్వు – జారిచేయడమైనది.

సాధారణ పరిపాలన (ఎస్.యు.I) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.373 తేది .19-02-2019.

ఈ క్రింది వాటిని చదవండి

1. జి.ఓ(పి) సంఖ్య.10, ఫైనాన్స్ & ప్లానింగ్ (ఎఫ్.డబ్లు. ఎఫ్.ఆర్.2) శాఖ తేది.22.01.1993.
2. జి.ఓ.ఎంస్. సంఖ్య.2, ఫైనాన్స్(ఎఫ్.ఆర్.2) శాఖ, తేదీ : 02.01.2010.
3. జి.ఓ.ఆర్ .టి. సంఖ్య.1452**, సాధారణ పరిపాలన (ఎస్.యు.I) శాఖ,** తేదీ : 04.07.2017.
4. చైర్ పర్సన్ &మేనేజింగ్ డైరెక్టర్, ఎ.డి.సి.ఎల్., విజయవాడ లేఖ, ఆర్.సి. సంఖ్య. 334/ADCL/Admn./Estt.A/2016, తేదీ.20.7.2018.
5. సాధారణ పరిపాలన (ఎస్.యు.I) శాఖ, లేఖ సంఖ్య.GAD01-SU0SO/6/2018-SU.I, తేదీ. 29.10.2018.
6. చైర్ పర్సన్ &మేనేజింగ్ డైరెక్టర్, ఎ.డి.సి.ఎల్., విజయవాడ లేఖ, ఆర్.సి. సంఖ్య. 103/ADCL/Admn./Estt.A/2016, తేదీ.4.2.2019.

&&&

ఉత్తర్వు:

పైన పేర్కొన్న 3వ సూచిక లోని ఉత్తర్వులను అనుసరించి శ్రీమతి ఎ.సుజాత, విభాగాదికారి వారిని డిప్యూటేషన్ లో ఫారెస్ట్ వింగ్ , O/o. అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడలో సంవత్సరం కాలం నుండి పనిచేస్తూ తిరిగి సచివాలయం కు వచ్చుటకు సదరు వ్యక్తి కోరెను. ఆమెకు బదులుగా వేరొక విభాగాదికారిని అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడకు డిప్యూటేషన్ లో 'విదేశీ సేవల' యొక్క నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా, మొదటగా 'ఒక సంవత్సర' కాలమునకు గాను పనిచేయుటకు పంపవలసినదిగా, చైర్ పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ వారు పై 4వ సూచిక ద్వారా కోరడ మైనది.

2. తదనుగుణముగా పైన పేర్కొన్న 5వ సూచిక లో డిప్యూటేషన్ ప్రాతిపదికన అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడలో పనిచేయుటకు ఏకవిభాగము క్రింద పనిచేయుచున్న విభాగాదికారుల సమ్మతులను వారు పనిచేయుచున్న శాఖల నుండి సేకరించిన మీదట కొందరి విభాగాదికారుల పేర్ల జాబితాను చైర్ పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ వారికి పంపడమైనది.

3. పైన పేర్కొన్న 6వ సూచిక లోని జాబితాను చైర్ పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్, ఎ.డి.సి.ఎల్., విజయవాడ వారు ప్రస్తుతం డిప్యూటేషన్ లో ఫారెస్ట్ వింగ్ , O/o. అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడలో పనిచేయుచున్న శ్రీమతి ఎ.సుజాత, విభాగాదికారి వారి స్థానంలో, శ్రీ వై. శ్రీరామ్, విభాగాదికారి, పురపాలక, పరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి శాఖ, సచివాలయం వారిని డిప్యూటేషన్ ప్రాతిపదికన, విదేశీ సేవ యొక్క నిబంధనలు మరియు షరతులకు అనుగుణంగా, మొదటగా ఒక సంవత్సర కాలమునకు గాను పనిచేయుటకు పంపవలసినదిగా, చైర్ పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ వారు, ప్రభుత్వమును కోరడ మైనది.

(త్రిప్పి చూడుము)

4. ఈ విషయం గురించి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, ప్రభుత్వం శ్రీ వై. శ్రీరామ్, విభాగాదికారి, పురపాలక, పరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి శాఖ , సచివాలయం వారిని డిప్యూటేషన్ ప్రాతిపదికన, జి.ఓ(పి) సంఖ్య.10, ఫైనాన్స్ & ప్లానింగ్ (ఎఫ్.డబ్లు. ఎఫ్.ఆర్.2) శాఖ తేది.22.01.1993 మరియు జి.ఓ.ఎంస్. సంఖ్య.2, ఫైనాన్స్(ఎఫ్.ఆర్.2) శాఖ, తేదీ : 02.01.2010 ననుసరించి, మొదటగా ఒక సంవత్సర కాలమునకు పనిచేయుటకు గాను మరియు తక్షణమే అమలులోకి వచ్చే విధంగా అంగీకరించడమైనది. అంతే కాకుండా, డిప్యూటేషన్ లో ఉన్నకాలపరిమితిని సచివాలయ సర్వీసు గా జమచేయరు మరియు డిప్యూటేషన్ కాలంలో పని ఆవశ్యకతని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారు సదరు వ్యక్తిని తిరిగి ఎప్పుడైనా సచివాలయమునకు పిలిపించవచ్చునని తెలియచేయడమైనది.

5. అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ నుండి రిలీవు కాబడిన వెంటనే శ్రీమతి ఎ.సుజాత, విభాగాదికారి వారిని సాధారణ పరిపాలన (ఎస్.యు.I) శాఖకు రిపోర్ట్ చేయవలసినదిగా ఆదేశించడమైనది.

6. పురపాలక, పరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి (ఓ.పి.) శాఖ మరియు చైర్ పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ వారిని సంబందిత వ్యక్తుల యొక్క రిలీవింగ్ మరియు విధులు స్వీకరించిన తేదీలను, తెలియచేయాలని, సంబందిత శాఖను కోరడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదగా జారి చేయడమైనది)

డా. పి. లక్ష్మీనరసింహం
ప్రభుత్వ కార్యదర్శి (సర్వీసులు)

ఈ క్రిందివారికి:
శ్రీ వై. శ్రీరామ్, విభాగాదికారి, పురపాలక, పరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి (ఓ.పి.)శాఖ ద్వారా.
శ్రీమతి ఎ.సుజాత, విభాగాదికారి, చైర్ పర్సన్ &మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్,
విజయవాడ వారి ద్వారా.
పురపాలక, పరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి (ఓ.పి.) శాఖ
చైర్ పర్సన్ &మేనేజింగ్ డైరెక్టర్, అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్, విజయవాడ.
ప్రతులు:
డిప్యూటి పి.ఏ.ఓ.వెలగపూడి ,విభాగము సచివాలయ,.
డిప్యూటి ఏజి, ఏ.పి., విజయవాడ
ఎస్.ఎఫ./ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు :: జారీ చేయడమయినది //

విభాగాధికారి